తెలంగాణ
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 205 గురువారం 5 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



## రాహుల్ గాంధీ పెద్ద మనసు..

### - విరాళంగా ఒక నెల జీతం

న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 4 :**లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. కేరళలో ఇటీవల విలయం సృష్టించిన వయనాడ్ కొండచరియల బాధితులకు ఒక నెల జీతాన్ని ప్రకటించారు. వయనాడ్‌లో పునరావాసం కోసం కార్యక్రమాలు చేపడుతున్న కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి (కేపీసీసీ) ఈ సాయాన్ని ఆయన అందజేయనున్నారు.వయనాడ్ కొండచరియల బాధితుల కోసం చేస్తున్న ప్రయత్నాలకు తనవంతు మద్దతుగా ఈ సాయం చేస్తున్నట్టు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఒక నెల జీతం రూ. 2.3 లక్షల మొత్తాన్ని అందిస్తున్నట్టు వెల్లడించారు. కాగా జులై 30న వయనాడ్‌లో పెను ప్రకృతి విపత్తు జరిగిన విషయం తెలిసిందే. ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాడు. వందలాది మంది చనిపోయారు. వందలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఈ బాధితుల్లో 100 మంది ఇళ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ

2 లో

కెసిఆర్ మాదిరిగా

## ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

- వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు వెళ్లాం
- బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొంగులేటి ఎద్దేవా
- మృతి చెందిన తండ్రీ కూతుళ్లకు నివాళి..చెక్ అందచేత



ఖమ్మం, **తెలంగాణ ముచ్చట్లు :** కెసిఆర్ మాదిరిగా విదేశీ కుట్ర అంటూ ఫాంహౌస్‌లో కూర్చోలేదని, చినుకు పడిన క్షణం నుంచి ప్రజల్లోనే ఉన్నామని, మా ముందస్తు చర్యల వల్ల వీలైనంత ప్రాణ నష్టం తగ్గించ గలిగామని, గత ప్రభుత్వం పదేళ్లలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల రక్షణెలి తమకు ముఖ్యమన్నారు. వరదలపై ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి పొంగులేటి తప్పుబట్టారు. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి క్లౌడ్-బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫాంహౌస్ దాటని బిఆర్ఎస్

2 లో



సింగపూర్‌లో


## మోదీకి ఘన స్వాగతం

### ఆరేళ్లలో ఇదే మొదటి పర్యటన

సింగపూర్, **తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 4 :** రెండు దేశాల పర్యటనలో భాగంగా బ్రూనే పర్యటన ముగించుకున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సింగపూర్ చేరుకున్నారు. చాంగీ విమానశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన జరుపుతున్నారు. సుమారు ఆరేళ్లకు సింగపూర్‌లో మోదీ పర్యటిస్తున్నారు.మోదీ తన పర్యటనలో భాగంగా వాంగ్‌తో పాటు ప్రెసిడెంట్ థర్మన్ షణ్ముగరత్నం, సీనియర్ మంత్రులను కలుసుకుంటారు. మోదీకి వాంగ్ ప్రత్యేక ఆతిథ్యం ఇస్తున్నారు. సింగపూర్‌లో అడుగుపెట్టగానే మోదీ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. భారత్-సింగపూర్ మధ్య స్నేహాన్ని విస్తృతం చేస్తూ వివిధ సమావేశాల్లో పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు చెప్పారు. ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని అనుకుంటున్నట్టు చెప్పారు.

తెలుగు రాష్ట్రాలకు

## జస్టిస్ ఎన్వీ రమణ విరాళం



ఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** రెండు తెలుగు రాష్ట్రాలు వరద కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఏపీలోని పలు జిల్లాలు, తెలంగాణలోని పలు జిల్లాలు వరద ఉధృతికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రజానీకానికి నిలువ నీడ కూడా లేకుండా పోయింది. వరద నష్టం అంచనాలకు అందడం లేదు. ఈ తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజలకు సాయమందించేందుకు శ్రమిస్తున్నా సరిపడా వనరులు లేక ఇబ్బంది పడుతున్నాయి. ఈ తరుణంలోనే విరాళాలను అర్థిస్తున్నాయి. దీనికి సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన ప్రముఖుల నుంచి మంచి స్పందన వస్తోంది. తమ వంతు సాయంగా రెండు తెలుగు రాష్ట్రాలకు విరాళాలను ప్రకటిస్తున్నారు. ఇవాళ ఉదయం మెగాస్టార్ చిరంజీవి రెండు తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.


**తెలుగు రాష్ట్రాల సీఎంలను అభినందించిన జస్టిస్ ఎన్వీ**

2 లో

అలా చేస్తే శివాజీ విగ్రహం

## కూలేది కాదు

### - నితిన్ గడ్కరి ఆసక్తికర వ్యాఖ్యలు



ముంబై, **తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 4 :** ఛత్రపతి శివాజీ విగ్రహం ఇటీవల మహారాష్ట్ర లోని సింధుదుర్గ్‌లో కుప్పకూలిన ఘటనపై కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విగ్రహం తయారీకి 'స్టెయిన్‌లెస్ స్టీల్' వాడి ఉండాల్సిందని అన్నారు. సముద్ర తీర ప్రాంతంలో నిర్మాణ పనులకు తుప్పును నిరోధించే స్టెయిన్ స్టీల్ వినియోగించాలని సూచించారు. ఎఫ్ఐసీసీ ఈవెంట్‌లో గడ్కరి మాట్లాడుతూ, సముద్ర తీరానికి దగ్గరగా బ్రిడ్జిలు నిర్మించేటప్పుడు స్టెయిన్‌లెస్ స్టీల్ తప్పనిసరిగా వాడాలని, ఛత్రపతి శివాజీ విగ్రహానికి కూడా స్టెయిన్‌లెస్ స్టీల్ వాడి ఉంటే ఎప్పటికీ కూలిపోయేది కాదని చెప్పారు.మహారాష్ట్ర మంత్రిగా తాను ఉన్నప్పుడు 55 ఫ్లైఓవర్ల నిర్మాణాలుచేపట్టామని, ఆ సమయంలో ఒక వ్యక్తి ఐరెన్ రాడ్లపై పౌడర్ కోటింగ్ వేస్తూ ఇవి తుప్పుపట్టే అవకాశ లేదని చెప్పాడని గుర్తు చేసుకున్నారు. అయితే అవి తుప్పుపట్టే అవకాశం ఉందని తాను అప్పుడే చెప్పానని తెలిపారు. సముద్ర తీరానికి 30 కిలోమీటర్ల లోపు స్టెయిన్‌లెస్ స్టీల్ వాడాలని తాను బలంగా నమ్ముతానని చెప్పారు.

మేడారం అడవుల్లో టోర్నడోల

## బీభత్సం


### 50 వేలకు పైగా చెట్లు నేలమట్టం

ములుగు,సెప్టెంబర్4 : మేడారం అడవుల్లో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్ద ఎత్తున గాలిదుమారం, సుడిగాలులు బీభత్సం సృష్టించడంతో మహావృక్షాలు కిందకూలాయి. ఒకే చోట మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేలకు పైగా చెట్లు నేలమట్టమయ్యాయి. ఈ నెల 1వ తేదీన పరిశీలనకు వెళ్లిన అధికారులు సుడిగాలి

2 లో

ఏపీకి ఎవరూ ఇవ్వనంత సాయం ప్రకటించిన

## డిప్యూటీ సీఎం పవన్



అమరావతి, **తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 4 :** బాధితులను ఆదుకోవడమంటే మాటలు చెప్పడం కాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరూపించారు. ఏకంగా రూ.4 కోట్ల వరద సాయాన్ని ఆయన ప్రకటించారు. వరద ప్రభావిత గ్రామాలకు ఆయన ఈ విరాళం అందించారు. మొత్తం 400 గ్రామ పంచాయతీలు వరద ముంపు బారిన పడ్డాయని, ఒక్కో పంచాయతీకి ఒక లక్ష రూపాయల చొప్పున నేరుగా పంచాయతీ ఖాతాకు విరాళం పంపిస్తానని ప్రకటించారు. రూ.4 కోట్లు మొత్తాన్ని ముంపు గ్రామ పంచాయతీలకు అందించాలని నిర్ణయించుకున్నట్టు ఆయన తెలిపారు.ఇక తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి విరాళం అందించనున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులు, గ్రామాలలో తాగు నీరు, ఆహారం సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై

2 లో

## బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి



విజయవాడ, **తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 4 :** కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. బుధవారం ప్రకాశం బ్యారేజీని వైఎస్ షర్మిల పరిశీలించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీ వద్ద కావాలనే పడవలను వదిలారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకు బాధ్యులు ఎవరో గుర్తించి.. వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి సూచించారు.గతంలో ఈ తరహా ఘటనలు చోటు చేసుకున్నాయని చెబుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై విచారణ జరిపి ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా నదికి

2 లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## భారత భూభాగాలతో కరెన్సీ.. నమ్మకమైన పొరుగు దేశం ద్రోహం

1950ల్లో నేపాల్ కు కలుపుకోమంటూ భారత తొలి ప్రధాని నెహ్రూకు ప్రతిపాదన వచ్చింది. అసలే సామ్యవాది అయిన ఆయన దీనిని అంగీకరించలేదు. మతం అనేది ప్రస్తావనకు అనర్హం కానీ.. కొన్నిసార్లు చెప్పక తప్పదు. హిమాలయ దేశం నేపాల్ కు ఉన్న ప్రత్యేకత ఏమంటే.. ప్రపంచంలో ఏకైక హిందూ దేశం. భారత్ లోనూ హిందువులు అత్యధికంగా ఉన్నప్పటికీ భారత్ లౌకిక దేశం. అంటే భారత్ తో కల్చరల్ గా బాగా సాన్నిహిత్యం ఉన్న దేశం నేపాల్. అయితే, భౌగోళికంగా ఆ దేశం ఎంత దగ్గరో.. రానురాను అంత దూరం జరుగుతోంది. చైనా మాయలో పడి నిజమైన మిత్రుడిని వదులుకుంటోంది. కావాలని కయ్యానికి కాలు దువ్వుతోంది.

అప్పట్లో కలుపుకోమంటే.. 1950ల్లో నేపాల్ కు కలుపుకోమంటూ భారత తొలి ప్రధాని నెహ్రూకు ప్రతిపాదన వచ్చింది. అసలే సామ్యవాది అయిన ఆయన దీనిని అంగీకరించలేదు. ఒకవేళ నెహ్రూ ఆ పని చేసి ఉంటే ఇప్పుడు మనకు ఈ స్టోరీ రాసుకోవాల్సిన అవసరం ఉండేది కాదేమో..? ఇంతకూ విషయం ఏమంటే.. నేపాల్ సెంట్రల్ బ్యాంక్.. భారత్ లో రిజర్వ్ బ్యాంక్ లాగ అన్నమాట. ఇప్పుడు నేపాల్ బ్యాంక్..భారత్ తో భూవివాదాన్ని రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తోంది. లిపు లేక్, కాలాపానీ, లింపియాదూర అనే భారత ప్రాంతాలను నేపాల్ భూభాగంలోనివిగా చూపుతూ కరెన్సీ ముద్రిస్తోంది. ఇప్పటికే ప్రింటింగ్ మొదలుపెట్టింది.

6 నెలల్లో కొత్త కరెన్సీ.. దానిపై భారత భూభాగాలు నేపాల్ కొత్త కరెన్సీలో ఆరు నెలల నుంచి ఏడాదిలోపు పూర్తవుతుందని సమాచారం. వాస్తవానికి దీనికి నాలుగు నెల కిందటే.. అంటే మే 3నే నేపాల్ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. లిపులేక్, కాలాపానీ, లింపియాదురాను తమ భూభాగాలుగా చూపుతూ మ్యాప్ లు విడుదల చేసింది.

## బ్యారేజీ గేట్లు విరిగిపోయిన ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి

భారీగా వరద పోటెత్తడంతో.. ప్రకాశం బ్యారేజీ స్తంభాలు సైతం దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రకాశం బ్యారేజీకి ఎంతో ఘన చరిత్ర ఉందని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. అలాంటి బ్యారేజీ గేట్లు విరిగి పోయిన అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించకుంటే.. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు చోటు చేసుకునే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ప్రకాశం బ్యారేజీ మరమ్మతు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు, బ్యారేజీలకు వార్షిక నిర్వహణ కూడా చేపట్టలేదని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మండిపడ్డారు. కనీసం రాజశేఖరరెడ్డి హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను సైతం గత జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆ క్రమంలో పలు ప్రాజెక్టుల గేట్లు సైతం ఊడి.. నదులో తెలియాడాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులకు వార్షిక నిర్వహణ చేపట్టేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టాలన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు జస్టిస్ ఎన్వీ రమణ విరాళం

**రమణ..**

వరద బాధితుల సహాయార్థం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ విరాళం అందించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెరో 10 లక్షల రూపాయలు చెక్‌లను రెండు రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్లకు జస్టిస్ ఎన్వీ రమణ అందించారు. వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న రెండు రాష్ట్రాల సీఎంలను జస్టిస్ ఎన్వీ రమణ అభినందించారు. ఏపీ అడిషనల్ రెసిడెంట్ కమిషనర్ హిమాన్షు కౌశిక్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌కు జస్టిస్ ఎన్వీ రమణ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మీడియాతో మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఉదారంగా సహాయాన్ని అందించాలన్నారు.

**ఆకలి, అశాంతి ఉంటే ఎంత సంపద ఉన్నా అనుభవించలేం..**

తుపాన్ కారణంగా మరణాలు సంభవించడం దురదృష్టకరమని జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. తోటి మనుషులు కష్టాల్లో ఉన్నారు కాబట్టి గురజాడ స్ఫూర్తితో తన వంతు సహాయాన్ని అందించానన్నారు. చైతన్యంతో ముందుకు వచ్చి కష్టాల్లో ఉన్నవారికి తోచిన విధంగా అందరూ సహాయాన్ని అందించాలని చేతులు జోడించి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్విరామంగా పనిచేస్తున్నారు. వారికి అండగా నిలవాలని కోరారు.

## ఏపీకి ఎవరూ ఇవ్వనంత సాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్

వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఏలేరు ముంపు ప్రభావిత గ్రామాలను అప్రమత్తం చేయాలి: పవన్**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం నేపథ్యంలో ఏలేరు జలాశయానికి వరద ముప్పు పొంచి ఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆయన జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఏలేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితులపై కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్‌కి 20.2 టీఎంసీల నీరు చేరుకుందని, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇవాళ (బుధవారం) 500 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతామని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల వైపు నీరు మళ్లుందని చెప్పారు. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగు నీరు, ఔషధాలు సిద్ధం చేసే విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## రాహుల్ గాంధీ పెద్ద మనసు..

సాయం చేస్తుందని రాహుల్ గాంధీ ఇటీవలే వాగ్దానం చేశారు. ఈ హామీలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ విరాళాలు సమీకరిస్తోందని, రాహుల్ గాంధీ ఇచ్చిన సాయం కూడా ఈ సహాయ నిధులోకి చేరుతుందని కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం లిజూ తెలిపారు. కాగా నిధుల సేకరణలో భాగంగా 'స్టాండ్ విత్ వయనాడ్-ఐఎన్‌సీ' అనే మొబైల్ యాప్‌ను రూపొందించామని లిజూ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక వయనాడ్‌లో పునరావాస పనులకు సంబంధించిన పురోగతిని కాంగ్రెస్ ఎంపీ కే సుధాకరన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విరాళాలను అందజేసే కాంగ్రెస్ పార్టీ విభాగాలు, అనుబంధ సంస్థలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు గుర్తిస్తామని ఆయన చెప్పారు. మొబైల్ యాప్ ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, నాయకులు నేరుగా విరాళాలను ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని పేర్కొన్నారు. విరాళం అందిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా దాతకు మెసేజ్ వెళ్తుందని, కేపీసీసీ అధ్యక్షుడు కే సుధాకరన్, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ సంతకాలతో డిజిటల్ రసీదు వస్తుందని క్లారిటీగా చెప్పారు.

**పెను విలయం..**

ఇటీవల కేరళలోని వాయనాడ్ జిల్లా భారీ వర్షాలకు అతలాకుతలం అయ్యింది. మెరుపు వరదలు కొండచరియలు విరిగిపడడానికి కారణమయ్యాయి. ఈ పెను విపత్తులో కొన్ని ఊళ్లు కొట్టుకుపోయాయి. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది ఇళ్లను కోల్పోయారు. జీవనోపాధికి దూరమయ్యారు. రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ అన్నీ దెబ్బతిన్నాయి.

## టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసు

త్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేసి తమకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు కోరారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఉందని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు చెప్పారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అలా లేదని కోర్టుకు టీడీపీ న్యాయవాదులు తీర్పు కాపీ ఇచ్చారు. అన్నింటినీ పరిశీలించిన హైకోర్టు తుది ఉత్తర్వులు ఈరోజు మధ్యాహ్నం ఇస్తామని పేర్కొంది.కాగా.. 2021 అక్టోబరు 19న జరిగిన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డ విషయం తెలిసిందే. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పోలీసులు తూతూమంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అయితే రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసుపై దృష్టి సారించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు క్రైం నెంబర్ 650/2021గా కేసు నమోదు చేశారు. ఐపీసీ 307 సెక్షన్‌తో పాటు మరికొన్ని సెక్షన్లను జోడించారు.ఐపీసీ 147,148, 452, 427, 323, 324, 506, 326, 307, 450, 380, రెడ్‌విత్ 109, 120బి, 149 తదితర సెక్షన్లతో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోపాటు, విజయవాడకు చెందిన వైసీపీ నేత దేవినేని అవినాష్, అరవ సత్యం వంటి ముఖ్య నేతలతోపాటు ఓ న్యూస్ చానల్ రిపోర్టర్ కూడా ఉన్నాడు. అందుబాటులో లేని వారి ఇళ్లకు నోటీసులు అతికిస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్

### -రఘునాథపాలెం ఇన్స్పెక్టర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :88 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షారిఫ్ తెలిపారు. బుధవారం సాయంత్రం మహారాష్ట్రకు చెందిన ఆకాష్ మహదేవ్ పవర్, రాహుల్ ఇంగిలే మరియు నారాయణ శాంతారాం చౌదరి అనే ముగ్గురు నిందుతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి నుండి మహారాష్ట్ర చెందిన షేక్ ఆస్ఫక్ మరియు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన చైనా అను వ్యక్తుల సహకారంతో 88 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వి వెంకటయ్య పాలెం గ్రామం వద్ద పట్టుకొని వారి వద్ద నుండి 88 కేజీల గంజాయి మొత్తాన్ని మరియు నిందుతులు రవాణాకు ఉపయోగించిన కారును పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్ చేసి వారిపై నార్కోటిక్స్ చట్టం కింద కేసు ను నమోదు చేసినట్లు తెలిపారు.

## భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన

### -జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి

**వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:** మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి ఆధ్వర్యంలో భారతీయ న్యాయ సంహిత చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పెద్దమందడి అంగన్వాడి సెంటర్ మరియు ఎమ్మార్వో ఆఫీస్ మరియు రైతు వేదికలలో భారతీయ అనే సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. శ్రీ వాణి తో పాటు సలోమి మరియు ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ కలిసి పోషో యాక్ట్ 2013, డివిసి యాక్ట్ 2005 మరియు శిష్యుల క్షేమానికి సంబంధించి అంగన్వాడి సెంటర్ లో తల్లులకు ,పిల్లలకు శుభ్రత విషయంలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారి పెంపకంలో తల్లులు జాగ్రత్తగా ఉండాలని,



తేడా లేకుండా పిల్లలు నేర్పించడంలో సమానత్వంగా ఉండాలని వివరించారు. మహిళా సాధికారికతకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగింది. పెద్దమ్మందడి మండల ఐసిడిఎస్, సిడిపిఓ హాజీర, మరియు సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడి టీచర్ రాని, ఎమ్మార్వో, ఎంపీడీవో పోలీస్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.




## కొల్లి నాగభూషణం మరణం సీపిఐ పార్టీ కి పేదలకి తీరని లోటు

### – భాగం హేమంతరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :కొనిజర్ల సిపిఐ మండల నాయకులు ఏఐటీయూసీ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లి నాగభూషణం పెద్దగోపతి గ్రామంలో తన నివాసంలో బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందారు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు లు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగభూషణం అనేక సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో నిబద్ధత అంకితభావం గల కార్యకర్తగా భవన నిర్మాణ కార్మికుల నాయకునిగా మత్స్యకార సంఘ సభ్యుల నాయకునిగా కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని వారు కొనియాడారు చాలా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి గుండెపోటు తో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారు నాగభూషణం కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. నాగభూషణం కు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు చిన్న కుమారుడు కొల్లి పృథ్వికి ఇటీవలే అగ్నిమాపక శాఖలో ఉద్యోగం పొందియున్నారు కామ్రేడ్ నాగభూషణంకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లైమేట్ ఏపూరి రవీంద్రబాబు తోట రామాంజనేయులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు భరత్ సిపిఐ మండల కొనిజర్ల వైరా కార్యదర్శులు వేములకొండ రమేష్ యామాల గోపాలరావు జిల్లా నాయకులు పివి రావు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మనిగ కోటేశ్వరరావు బండారు పుల్లయ్య స్వర్ణ రమేష్ కంపసటి వెంకన్న పిట్టల రాంబాబు పాపగంటి సుదర్శన్ తండు సోమయ్య గుగులోతు శ్రీను ఆంగోత్ మంగీలాల్ ఏఐటీయూసీ నాయకులు గొడ్డు గొర్ల శ్రీను,గుడ్డు గొర్ల రాంబాబు, రజాక్ మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణరావు నల్లమోతు భద్రయ్య తాళ్లూరు చిన్న పుల్లయ్య సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ యుటిఎఫ్ నాయకులు షేక్ రంజాన్ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు వడ్డే సత్యం గ్రామ పెద్దలు నివాళులర్పించారు.

## మేడారం అడవుల్లో టోర్నడోల బీభత్సం

బీభత్సానికి చెట్లు కూలడం చూసి స్థానికులు ఉలిక్కిపడ్డారు. టోర్నడోల కారణంగానే ఈ చెట్లు కూలి ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వృక్షాలు కూడా నేలకు ఒరగడాన్ని బట్టి కనీసం గంటలకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వచ్చి ఉంటాయని తెలిపారు. అయితే 50 వేలకు పైగా చెట్లు కూలిపోవడంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

## కెసిఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి, ఆయన అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని మంత్రి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే నేలకొండపల్లి ప్రాంతంలో మంత్రి పర్యటించి పునరావాస చర్యలను పరిశీలించారు. అలాగే వరదల్లో కొట్టుకు పోయిన తండ్రీకూతుళ్ల ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందచేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు



# ఖమ్మం రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వరద ముంపుకు గురైన రాజీవ్ గృహకల్ప, నాలుగవ తరగతుల ఉద్యోగుల కాలనీ, వికలాంగుల కాలనీ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి చొరవ తో కాలనీలో నష్టపోయిన ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం ముంపు ప్రాంత బాధితులకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

# ఎక్స్ గ్రేషియాను అందించిన మంత్రి పొంగులేటి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్కె. యూసుబ్, ఎస్కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచి లో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# నెల వేతనం విరాళం దాతృత్వం చాటుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృ త్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఎంపీ రవిచంద్ర సోమ,మంగళ వారాలు రెండు రోజులు ఖమ్మం మున్నేరు వరద బాధితులకు కొండంత అండగా నిలిచిన విషయం తెలిసిందే వరద ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు తెలిపారు.

# ఏకాగ్రతతో చదివి సాధించి ఐఐటీ నీట్ లో సీట్లు సంపాదించాలి

## -ఐటీడీఏ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు: గిరిజన సంక్షేమ గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఏకాగ్రతతో చదివి సాధించి ఐఐటి నీట్ లో సీట్లు సంపాదించాలని ఐటీడీఏ, భద్రాచలం ప్రాజెక్ట అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం రాత్రి రఘునాథపల్లిలోని స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కళాశాలను పీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల తరగతి గదులు, డార్మెటరీ, పరిసరాలు, డైనింగ్ హాల్ ను పరిశీలించిన అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై కళాశాలలో అందుతున్న వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫ్యాకల్టీలు విద్యార్థులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల బోధన తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీలు లేనందున గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు సరిగా అర్థం కావడం లేదని అలాగే మెనూ ప్రకారం సరియైన భోజనం అందడం లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తప్పనిసరిగా సీనియర్ ఫ్యాకల్టీలను నియమించాలని, మెనూ ప్రకారం భోజనము సమయానుకూలంగా అందించాలని, సీజనల్ ప్రకారం దొరికే పండ్లు ఫలాలు తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. విద్యార్థులు ఎవరూ బయటికి వెళ్లకుండా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్ పై ఉందని, వరదలు ఎక్కువ శాతం వస్తున్నందున పిల్లలు ఎవరు వాగులు, కెనాల్ వైపు వెళ్ళకుండా చూడాలని, తప్పనిసరిగా విద్యార్థులకు రాత్రిపూట స్టడీ అవర్స్ ఏర్పాటుచేసి ప్రత్యేకించి సీనియర్ ఫ్యాకల్టీని అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గురుకుల కళాశాల, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ కళాశాలలపై ఆర్ సి ఓ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులు బాగా చదివేల ఫ్యాకల్టీలకు సూచనలు, సలహాలు ఇచ్చి తప్పనిసరిగా జేఈఈ, ఐఐటి, నీట్ లలో మంచి ర్యాంకులు సాధించి వేరే స్టేట్లో ఉన్న కళాశాలలో సీట్లు సంపాదించేలా కృషి చేయాలని గురుకులం ఆర్సిఓ నాగార్జునరావు కు సూచించారు. సీనియర్ ఫ్యాకల్టీలను త్వరలో నియమిస్తామని విద్యార్థులకు తెలుపుతూ గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీతో పాటు ఇంగ్లీష్ సబ్జెక్టుపై కూడా ప్రత్యేక దృష్టి సారించి ఫ్యాకల్టీలు అందిస్తున్న సలహాలు, సూచనలు విద్యార్థులు అర్థం చేసుకొని మంచిర్యాంకులు సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి, సింగరేణి కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఏవో కృష్ణ మరియు ఫ్యాకల్టీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఎకో ఫ్రెండ్లీ గణనాధులు తయారీ

## - చిట్టి చేతులతో పెద్ద సందేశం




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం పర్యావరణహితంగా గణనాధులను పాఠశాల చిన్నారులు తయారు చేశారు. ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని చాటి చెబుతూ పాఠశాల చిన్నారులు వివిధ ఆకృతులలో గణపయ్యలను తమ చిట్టి చేతులతో తయారు చేశారు. మట్టితో వివిధ ఆకృతులలో గణేష్ మహారాజును తయారు చేయడంతో పాటు ఆకులతో , కూరగాయలతో , పసుపు ముద్దలతో, పిండితో, రకరకాల కూరగాయలతో గణనాధులను తయారు చేశారు. చిట్టి చేతులతో పెద్ద సందేశాన్ని లోకానికి చాటి చెప్పడానికి పాఠశాల చిన్నారులు వివిధ రూపాలలో రూపొందించిన గణనాధుల ప్రతిమలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరుతూ తమ పాఠశాల చిన్నారులు పర్యావరణహిత గణనాధులకు రూపకల్పన చేశారని తెలిపారు. గణేష్ ఉత్సవాలలో , గణేష్ నిమజ్జన వేడుకలలో పర్యావరణహితంగా ప్రజలు పూజలు నిర్వహించాలని కోరారు. ప్రకృతికి కోపం వచ్చినప్పుడు ఎంతటి విధ్వంసమైనా కలుగుతుందని ప్రస్తుత సంఘటనలు రుజువు చేస్తున్నాయని అందుకే ప్రకృతిని కాపాడాలని, ప్రకృతిని రక్షిస్తేనే ప్రకృతి మనలను రక్షిస్తుందని ఆయన తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు

## -వాగులు, చెరువులు చూసేందుకు ప్రజలేవరు వెళ్లవద్దు -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు జిల్లా వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, వాటిని చూసేందుకుప్రజలేవరు బయటకు రావద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పట్టణాలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో చిన్న, పెద్ద చెరువులు,వాగులు ప్రమాదకర స్థాయిలో నిండి పొంగి పొర్లుతున్నాయని చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వెళ్తున్నారని, సెల్ఫీ ఫోటోల మోజులో నీటి ప్రవాహంలో పడే ప్రమాదాలు వున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం వున్న నేపథ్యంలో చెరువులు, వాగులు, మున్నేరు ప్రాంతాలకు ప్రజలు వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలు ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. వర్షాలకు వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలలో చెరువులు నిండి ప్రమాదకర స్థాయిలో వున్నాయనే విషయాన్ని గ్రామీణ,పట్టణ ప్రజలు గ్రహించి అటువైపు వెళ్లకుండా వుండాలని సూచించారు.




# వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన పల్లా కిరణ్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, జలగం నగర్ , ధంసలాపురం , అగ్రహారం కాలనీ మరియు పద్మావతి నగర్ , మోతి నగర్ , బొక్కల గడ్డ , వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అద్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై దాడి అనాగరికం

## -టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లయ్య



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం సహాయక చర్యలు వరద బాధితులను పరామర్శించడానికి వచ్చిన వారిపై అధికార పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడి చేయడం రాళ్లు విసరడం సరైన చర్య కాదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య బుధవారం తెలిపారు మండల పరిధిలో రచ్చగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సాయం చేయటానికి పరామర్శించడానికి వచ్చిన ప్రజాప్రతినిధులపై దాడి ఘటనలు సరికాదని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని చరిత్ర చెబుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతుల్ని అనాగరిక చర్యల్ని టిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కమిటీ ఖండిస్తున్నామని తెలిపారు . పార్టీలకతీతంగా వరద బాధితుల కోసం సహాయం చేయడానికి వచ్చిన వారిపై దాడి చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ దాడికి ఖండన తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కృష్ణ చైతన్య



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం పర్యటనకి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్యమర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని పలు సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

గురువారం 5 -09- 2024



# వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు చేయూత

## - నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టీయూడబ్ల్యూజే కమిటీ
## - నిరాశ్రయ జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటాం
## - జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని, అందులో పలువురు జర్నలిస్టు కుటుంబాలు కూడా సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అటువంటి జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో నిరాశ్రయులైన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉండి ఆదుకోవాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశానుసారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. మున్నేరు ఉదృతకి నిరాశ్రయులైన జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్యపడుద్దని అభయమిచ్చారు. గతంలో అనేక ఘటనలు జరిగినప్పుడు జర్నలిస్టుల కుటుంబాలకు తమ యూనియన్ అండగా నిలిచిందని తెలిపారు. ఆపద సమయంలో ఆదుకోవడమే టీజేఎఫ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీ పాషా, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు ఉదయ్, మందుల ఉపేందర్, నగర అధ్యక్షులు బాలబత్తుల రాఘవ, శ్రీధర్ శర్మ, షేక్ మదర్ సాహెబ్, తిరుపతిరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, మోహన్, జీవన్ రెడ్డి, కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకటేశ్వర్లు, సాయి, రవీందర్, బాబు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి తెలంగాణ ముచ్చట్లు** : గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం నక్షత్ర కాలనీ, బాలానగర్ కాలనీ లో నీట మునిగిన ప్రాంతాలను అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కాలనీ లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ ఫండ్స్ వినియోగించుకోక తిరిగి వెళ్లిపోగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు వెనక్కి తీసుకురావడం జరుగుతుందన్నారు. స్మార్ట్ సిటీ ఫండ్స్ నుంచి 55వ డివిజన్ కి సుమారు 2కోట్ల రూపాయలు నిధులు కేటాయించమని కమిషనర్ అడుగుతానని అలాగే సత్వరమే సిడిఎఫ్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు ఇచ్చి సీసీ రోడ్, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. కాలనీ ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొదటిసారి నక్షత్ర కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యేకు కార్పొరేటర్ మరియు కాలనీ వాసులు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర రావు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, 56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, డివిజన్ నాయకులు మార్కరాజు (డైని), రణధీర్, కాలనీ అధ్యక్షుడు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సానుకూల ప్రభుత్వం మాది

## - సమస్యలు వినడానికి, పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాం
## - ఉద్యోగ సంఘాల నేతలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :ఉద్యోగుల పట్ల ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం సచివాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) సభ్యులు ఉప ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ ఏలూరి శ్రీపివాసన రావు, తెలంగాణ జేఏసీ స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ సైదులు ఇతర ముఖ్యనాయకులు 39 డిమాండ్లను ఆయన ముందుంచారు. ఉప ముఖ్యమంత్రి ముందుంచిన డిమాండ్లలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే తెప్పించుకుని అమలు, ఉద్యోగులకు 51 శాతం పిట్ మెంట్ ను అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు, ఉద్యోగులకు సంబంధించిన ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటను క్లియర్ చేయాలి. ఈ కుబేర్ సిస్టమ్ ను రద్దు చేయాలని వారు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగివారిన పాత స్టేషన్ కు బదిలీ చేయాలి. సీపీఎస్ ను రద్దు చేయాలి. జీఓ 317ను సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఎంప్లాయిస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను పునరుద్ధరించాలని కోరారు. జేఏసీ నాయకుల డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని స్పష్టంగా చెప్పారు. సమస్యల ఆపరిష్కారానికి ఉద్యోగులతో ప్రభుత్వం ఎన్నిసార్లు అయినా చర్చించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టండి

## - విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టండి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : వరదల నేపథ్యంలో విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వరదల నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం లో స్పష్టం చేశారు. బుధవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ క్రమంలో అధికారులు, సిబ్బంది ఏ సమస్య వచ్చినా డిస్కాంట్ సీఎండీల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో సాహసోపేతంగా సిబ్బంది పనిచేసి గతంలో ఎన్నడూ లేని రీతిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా చేపట్టారని అభినందించారు. విద్యుత్ పునరుద్ధరణ సమయంలో క్షేత్రస్థాయిలోని సిబ్బంది భద్రత చర్యలు తీసుకొని పనిచేయాలని సూచించారు. భద్రతా చర్యల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించే రాదని అన్నారు. ప్రతి వినియోగదారుడి పైన ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సీఎండీలతో సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. వరదల మూలంగా విద్యుత్ సంస్థకు భారీ నష్టం ఏర్పడింది, నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి వేగంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ సీఎం డి రోనాల్డ్ రోస్, జే ఎం డి శ్రీనివాస్, ఓ ఎస్ డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన తండ్రి, కూతుర్లకు రూ. ఐదు లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

## - కుటుంబ సభ్యులకు చెక్ అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## - చెక్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి బుధవారం అందజేశారు. కారేపల్లి మండలం గంగారాం తండా కు చెందిన మోతీలాల్, ఆయన కుమార్తె అశ్విని వరదల్లో కారుతో సహా కొట్టుకుపోయి మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక వ్యక్తికి ఐదు లక్షల రూపాయల చొప్పున రు. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎక్స్ గ్రేషియా తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, పత్రాన్ని అందజేశారు. అశ్విని మరణంతో దేశం, ప్రపంచం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోయిందని మంత్రి అన్నారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మోతీలాల్, అశ్విని చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అధికారులు తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఎం పి జె



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :మున్నేరు వరద భీభత్సవానికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారు. అందులో పలు పేద కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. స్థానిక 47 వ డివిజన్ బొక్కల గడ్డ వెంకటేశ్వరా నగర్ లోని వరద బాధితులకు మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం, బట్టలు, దుప్పట్లు తదితర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం నిరాశ్రయులైన వరద బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కార్యదర్శులు బొగ్గవరపు సతీష్, సయ్యద్ రఫీక్, కోశాధికారి మొహమ్మద్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దిన పత్రిక



## వరద బాధిత విద్యార్థికి యస్.బి.ఐ.టి. ఆపన్న హస్తం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల ఖమ్మం ను ముంచెత్తిన వరదలలో నాయకన్ గూడెం దగ్గర ప్రవాహంలో చిక్కుకొని తల్లి దండ్రులను కోల్పోయిన తమ కళాశాల సెకెండ్ ఇయర్ సి.యస్.సి. విద్యార్థి షేక్ షరీఫ్ కు అండగా ఉంటామని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. యస్.బి.ఐ.టి. కళాశాలలో చదివే విద్యార్థుల తండ్రి ఒకవేళ ఆకస్మిక మరణం చెందినట్లయితే వారు తమ విద్యను అర్ధాంతరంగా ఆపివేయకుండా కొనసాగించటానికి నేషనల్ ఇన్యూరెన్స్ వారి సహకారంతో 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందచేస్తారని, దీనిలో భాగంగా విద్యార్థి షరీఫ్కు ఆర్థిక సహాయం కలుగుతుందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి విపత్తులో తండ్రి షేక్ యాకూబ్, తల్లి సైదాభి ని కోల్పోవటం పట్ల షరీఫ్ మరియు వారి కుటుంబ సభ్యులకు వారు సానుభూతిని తెలియచేసారు. తమ కళాశాలలో తండ్రి లేదా తల్లి దండ్రులు ఇద్దరూ లేని విద్యార్థులను గుర్తించి వారి ఫీజులలో కొంత మాఫీ చేయటానికి యాజమాన్యం తీర్మానించిందని ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం తండ్రి లేని విద్యార్థులకు ఎంతో ఆసరాగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థి షరీఫ్ కు ముందు ముందు కూడా తమ కళాశాల అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీలో మెరిసిన పేదింటి కుసుమం

### – ఘనంగా సన్మానించిన రైస్ మిల్ కార్మికులు



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన నంబి అమృత సాయి త్రిబుల్ ఐటీకి ఎంపికైంది. పేదింటి విద్యార్థిని అయినా అమృత సాయి త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడంతో జగత్‌పల్లి గ్రామంలో రైస్ మిల్ ఆపరేటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. తండ్రి నంబి శ్రీనివాసులు రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు . తల్లి గృహిణి. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలనగర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లు తండ్రి నంబి శ్రీనివాసులు తెలిపారు. ఉన్నత లక్ష్యంతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామస్తులు అమృత సాయిని అభినందించారు. విద్యార్థినిని సన్మానించిన వారిలో భాస్కర్ యాదవ్, గట్టు నాయుడు, పరుశరాములు యాదవ్, కురుమూర్తి యాదవ్, నరసింహా యాదవ్, తదితరులు ఉన్నారు.

# మా సేవలను గుర్తించి ఉద్యోగాలు కొనసాగించండి

### - గురుకుల అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)
### - గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి కి వినతి
### - 10 సంవత్సరాలుగా సెలవులు లేకుండా తక్కువ వేతనంతో ఎక్కువ పనిచేస్తున్నాము



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : గత 10 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉ ండి ఎటువంటి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా, తక్కువ వేతనానికి సెలవులు లేకుండా ఎక్కువ సమయం కేటాయించి, కరోనా లాంటి భయంకర సమయంలో కూడా గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేశామని మా సేవలను గుర్తించి అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ)గా మా ఉద్యోగాలు కొనసాగించాలని గురుకుల జోనల్ సమన్వయ అధికారి స్వరూపరాణి ని కలసి బుధవారం అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) వినతిపత్రం అందజేశారు. అందుకు జెడ్సీవో స్వరూపరాణి సానుకూలంగా స్పందించి గురుకుల సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి తన వంతుగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కేర్ టేకర్స్(ఏసీటీ) మాట్లాడుతూ... గురుకుల విద్యాసంస్థల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని గురుకుల కార్యదర్శి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయం అయోమయానికి గురిచేసిందని, ఎటువంటి లోపాలు లేకుండా తక్కువ వేతనానికి గురుకులాల్లో పనిచేస్తున్నామని, సమాచారం ఇవ్వకుండా ఒక్కరోజులో అన్యాయంగా మమ్ములను తొలగించి మా కుటుంబాలను రోడ్డును పడేయడం న్యాయం కాదన్నారు. తక్షణమే మమ్ములను ఉద్యోగాల్లోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అందరిని క్రోడీకరించి, పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాలు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మమత, సుజాత, లత, కొరకొప్పుల సునీత, వీర నాగమణి, సుశీల, దుర్గ, సరస్వతి, శిరీష, మందుల రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తీసుకోవాలి

### – గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన
### –పెద్దమందడి ఎస్సై శివకుమార్



వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు:గణేష్ మండపాల నిర్వాహకులకు పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ అవగాహన కల్పించారు. బుధవారం పెద్దమందడి పోలీస్ స్టేషన్ ఆవరణంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. గణేష్ మండపాల కోసం విధిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ శివకుమార్ అన్నారు. గణేష్ నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని అలాగే పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. మండల ప్రజలు శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. శబ్ద కాలుష్యం ఉ పయోగించకూడదని, రాత్రివేళ, మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనానికి రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని సూచించారు. మండల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని పెద్దమందడి ఎస్సై శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 10,000 మందికి ఆహార పొట్లాలు మందులు






విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు : టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ఆదేశాలు మేరకు సభ్యులు విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి అక్కడ 10000 మంది బాధితులకు ఆహార పదార్థాలు, బిస్కెట్స్, బ్రెడ్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, గుంటూరు జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీ, పల్నాడు జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, రాష్ట్ర ఉ పాధ్యక్షుడు రాయపాటి అమృత్‌లి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కొసరాజు ఉపేంద్ర, సూరగాని సూరిబాబు, వేసిపోగు నితీష్, నిమ్మగడ్డ అరవింద్, సుంకర యువజిత్ పాల్గొన్నారు.




## కొల్లి నాగభూషణం మరణం సీపిఐ పార్టీ కి పేదలకి తీరని లోటు

### –భాగం హేమంతరావు

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కొనిజర్ల సిపిఐ మండల నాయకులు ఏఐటీయూసీ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లి నాగభూషణం పెద్దగోపతి గ్రామంలో తన నివాసంలో బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందారు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు లు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగభూషణం అనేక సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో నిబద్ధత అంకితభావం గల కార్యకర్తగా భవన నిర్మాణ కార్మికుల నాయకునిగా మత్స్యకార సంఘ సభ్యుల నాయకునిగా కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని వారు కొనియాడారు చాలా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి గుండెపోటు తో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారు నాగభూషణం కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. నాగభూషణం కు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు చిన్న కుమారుడు కొల్లి పృథ్వికి ఇటీవలే అగ్నిమాపక శాఖలో ఉద్యోగం పొందియున్నారు కామ్రేడ్ నాగభూషణంకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమేట్ ఏపూరి రవీంద్రబాబు తోట రామాంజనేయులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు భరత్ సిపిఐ మండల కొనిజర్ల వైరా కార్యదర్శులు వేములకొండ రమేష్ యామాల గోపాలరావు జిల్లా నాయకులు పివి రావు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మనిగ కోటేశ్వరరావు బండారు పుల్లయ్య స్వర్ణ రమేష్ కంపసటి వెంకన్న పిట్టల రాంబాబు పాపగంటి సుదర్శన్ తండు సోమయ్య గుగులోతు శ్రీను ఆంగోత్ మంగీలాల్ ఏఐటీయూసీ నాయకులు గొడ్డు గొర్ల శ్రీను,గుడ్డు గొర్ల రాంబాబు, రజాక్ మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే నారాయణరావు నల్లమోతు భద్రయ్య తాళ్లూరు చిన్న పుల్లయ్య సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ యుటిఎఫ్ నాయకులు షేక్ రంజాన్ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు వడ్డే సత్యం గ్రామ పెద్దలు నివాళులర్పించారు.

## వరదబాధితుల కోసం విరాళాల సేకరణ

### ప్రజలను ఆదుకోవాలన్న సిటియూ నేతలు

తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు :వరద ముప్పులో సర్వం కోల్పోయిన బాధితులను విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో బుధవారం భవాని నగర్ సర్కిల్లో సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగారావ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల 17 మంది చనిపోయారని అన్నారు. కృష్ణానది బుడంమేరకు గత రెండు దశాబ్దాలలో ఎన్నడూ లేనంత వరదరావడం వల్ల లక్షలాదిమంది నిరాశ్రయులు అయ్యారని చెప్పారు. వందలాది ఇల్లు కూలిపోవడం కాకుండా వారి ఇంట్లో ఉన్న సామాన్లు నిత్యవసర సరుకులు పనికి రాకుండా పోయాయని తెలిపారు. వరద సహాయ కార్యక్రమంలో సిఐటియు భాగస్వామిగా ఉందని బాధితులకు వసతి ఆహారము నీరు అందించడానికి సిఐటియు కార్యకర్తలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సహాయం సరిపోదని మరింత కావాలంటే రాష్ట్ర ప్రజానీకం అంత తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి రూపొంది మాట్లాడుతూ విజయవాడలో ఇంకా చాలా దిగ్బంధంలోనే ఉందని ఆహారము మంచినీరు కోసం ప్రజలు పాట్లు పడుతున్నారని, ప్రతి ఒక్కరు వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమం తిరుపతి భవాని నగర్ లోని అన్ని ప్రాంతాల్లో విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు, సిఐటియు జిల్లా నాయకులు జి బాలసుబ్రహ్మణ్యం, ఎస్ జై చంద్ర, టి సుబ్రహ్మణ్యం, వేణు 5వ జిల్లా కార్యదర్శి పి సాయిలక్ష్మి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత, హకర్స్ యూనియన్ నాయకురాలు బుజ్జమ్మ పాల్గొన్నారు.

# కొల్లేరు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దెందులూరు ఎమ్మెల్యే

**కొల్లేరు వరద తగ్గేవరకు ఎవరూ బయటకు రావొద్దు - నిత్యావసర సరుకులు బోటు ద్వారా గ్రామాల ప్రజలకు సరఫరా చేయాలి - జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**











**ఏలూరు/కైకలూరు,తెలంగాణ ముచ్చట్లు :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, కృష్ణానది, బుడమేరు నుంచి వస్తున్న జలప్రవాహాలతో కొల్లేరు సరస్సుకు వరదముంపు పొంచివున్నం దున ముంపుకు గురైయ్యే ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, ఏలూరు రూరల్ మండలం కోమటిలంక గ్రామం వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు. అక్కడ ప్రజల సమస్యలను గ్రామ సర్పంచ్ , కొల్లేరు సరస్సు అధ్యక్షులు, గ్రామ పెద్దలు, ప్రజలతో కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది వరద నీరు పెరుగుతున్న దృష్ట్యా కొల్లేరు వరద ప్రాంతాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను రెండు రోజులపాటు గ్రామాల్లోనే వారి నివాసాల్లోనే ఉండాలని బోట్లు ద్వారా ప్రయాణం నిషేధించామని తెలిపారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ల పర్యవేక్షణలో క్యాంపులు నిర్వహిస్తారని, గర్భిణీ స్త్రీలను ముందుగానే పిహెచ్ సిలకు తరలించామని, జ్వరం, పాముకాటు, విరోచనాలు, చంటిపిల్లల మందులు, తదితర ఔషదాలను మెడికల్ క్యాంపులో అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల సరఫరా చేయడానికి బోటును ప్రభుత్వం అనుమతిస్తుందని ఆ బోటు ద్వారా సరుకులు గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కోమటిలంక కు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి గతంలో ప్రభుత్వాని ప్రతిపాధనలు పంపి నిధులు మంజూరు చేయించానని, ఫారెస్టు డిపార్ట్ మెంట్ వారి అనుమతులు లేనందున పనులు జరగలేదని దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే ఉప్పుటేరు రైల్వే ట్రాక్ వద్ద గుర్రపుడెక్క ను ప్రొక్లేన్లతో తొలగించడం ద్వారా వరదనీరు రహదారులపైకి రాకుండా ఉంటుందని దీనిపై ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి గుర్రపుడెక్క ను తొలగించే ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. దీనిపై కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేయనున్నట్లు

జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ గ్రామాల్లో విఆర్ఓలతో పాటు పోలీస్ సిబ్బంది కూడా గ్రామాల ప్రజలు బోట్లుమీద ప్రయాణించకుండా పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను గ్రామాల్లోని పిల్లలు సరదాలకోసం చేపల వేటకు, ఈతలకు వెళ్లకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను ఇంటి వద్దనే ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండవల్లి మండలం పెద్దఎడ్లగాడి, మలుగునూరు వంతెన వద్ద కొల్లేరు వరద నీటికి అడ్డుగా వున్న గుర్రపుడెక్కను ఇరిగేషన్ శాఖ వారు ప్రొక్లేన్ ద్వారా తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. బడుమేరు నుంచి వచ్చే వరదనీరు పెరుమలంక నందిగాయిలంక, శ్రీరామ్ నగర్, ఇంగిలిపాక, గ్రామాలకు వెళ్లే రహదారులు జలదిగ్బంధంలో ఉండటం వల్ల రాకపోకలు నిలిచిపోయాయని గ్రామ ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ గ్రామాల్లో కూడా మెడికల్ క్యాంపులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని మండల తహాశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. బుడమేరు వరదనీరు నాలుగు మీటర్ల ఎత్తువరకు వస్తే ప్రమాదకరంగా మారుతుందని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వరదనీరు పెరుగుతున్న సమాచారాన్ని గ్రామ పెద్దలు ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారులకు, సిబ్బందికి తెలియజేస్తే తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను గ్రామ ప్రజలు వారి వారి నివాస గృహాల వద్దనే ఉండాలని రెండు రోజుల్లో వరద ఉధృతి తగ్గుతుందని కలెక్టర్ చెప్పారు. ఇరిగేషన్ , రెవిన్యూ, ఫారెస్టు, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వరద వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, ఇన్ చార్జి తహాశీల్దార్ శ్రీనివాసరావు, యంపిడివో బండి ప్రణవీ, ఇరిగేషన్ , పోలీస్ , ఫారెస్టు అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

## రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి




**పెనమలూరు, తెలంగాణ ముచ్చట్లు :** వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.మంత్రి బుధవారం తాడిగడప మున్సిపాలిటీలో యనమలకుదురు, పెనమలూరు మండలం కరకట్టపై పెదపులిపాక శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి పర్యటించి మంత్రి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రకాశం బ్యారేజీ నిర్మించాక ఎన్నడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద రావడం, వేలాది మంది నిరాశ్రయులవడం జరిగిందని, ఇదొక ప్రకృతి వైపరీత్యమని, దీనిని ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు ప్రణాళికతో సర్వశక్తులు వడ్డారని అన్నారు. ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగించి, ముఖ్యమంత్రి స్వయంగా బుల్డోజర్స్ పై వరద ప్రాంతాల్లో పర్యటించి, ఒక యజ్ఞం లాగా పర్యవేక్షిస్తున్నారని, 200 బోట్లు, 7 హెలికాప్టర్లు, 40 డ్రోన్ లు వినియోగించి ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహారం, మంచినీరు సరఫరా చేస్తున్నారని తెలిపారు. బాధితులు తాము సర్వం కోల్పోయామని, ఇంతటి వరద ఎన్నడూ చూడలేదని ఆదుకోవాలని కోరారు. విద్యార్థుల సర్టిఫికెట్లు నడిచి పాడయ్యాయని, కొంతమంది తమ ఇంటి డాక్యుమెంట్లు కూడా తడిసిపాడయ్యాయని మంత్రి దృష్టికి తెచ్చారు.వర్షాలు, వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనా వేసి, బాధితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు., ముంపు ప్రాంతాల్లో నీటిని తోడించి, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నట్లు, పాడైన కరెంటు మీటర్లు స్థానంలో ఉచితంగా కొత్త మీటర్లు అందించడం, పాడైన గృహాలకు మరమ్మత్తులు కూడా చేయించుటకు కృషి చేస్తామన్నారు.ఈరోజు వరద ప్రాంతాల్లో బియ్యం, కందిపప్పు, నూనె వంటి నిత్యావసరాలు బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మానవతా దృక్పథంతో మానవతావాదులు, ఎన్జీవోలు ముందుకు వచ్చి బాధితులకు ఆహారం తాగునీరు సరఫరా చేస్తున్నారని వారి కృషి అభినందనీయమన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధృతి ముందుగానే ఊహించి లోతట్టు ప్రాంతాల వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. గృహాలు మునిగి మీటర్లు పాడయ్యాయని, సర్టిఫికెట్లు తడిచి పాడైన విద్యార్థులకు 15 రోజుల్లో సర్టిఫికెట్లు పొందుటకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా ప్యాకేజీలు.. విధానాలు.. వసతులు

## - జిల్లాలో క్రూయిజ్ పర్యాటకానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టాలి
## - పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖపట్టణం(భీమిలి), తెలంగాణ ముచ్చట్లు :** పర్యాటక రంగానికి ప్రసిద్ధిగాంచిన విశాఖపట్టణంలో మరిన్ని వసతులు కల్పించాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా విధానాలు రూపొందించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి అత్యిధిక ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వసతులు కల్పించాలని, ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన ఆయన భవిష్యత్తులో పర్యాటక రంగంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. విదేశాల్లో మాదిరిగా క్రూయిజ్ టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కిచెప్పారు. పర్యటనలో భాగంగా భీమిలి పరిధిలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ముందుగా భీమిలిలోని సెయింట్ పీటర్ చర్చిని, సమీపంలో ఉన్న డచ్ సెరిమెనీ సమాధులను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. ఫాగ్ స్టాఫ్ సెమెట్రీలోని కట్టడాలను, సమాధులను, స్థూపాలను పరిశీలించిన ఆయన అక్కడి విశేషాలను ఫోనులో బంధించారు. అక్కడ నుంచి వెళ్లి భీమిలి లైట్ హౌస్ను చూసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి తొట్లకొండ చేరుకున్న ఆయన అక్కడి కట్టడాలను పరిశీలించారు. విశేషాలను తెలుసుకున్నారు. వ్యూ పాయింట్ నుంచి సాగరాన్ని వీక్షించారు. రుషికొండ బీచ్ లోని ఇప్పటి వరకు అమలు చేసిన పర్యాటక పద్ధతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. టూరిజం బోటింగ్ కంట్రోల్ రూమ్ను సందర్శించి దాని నిర్వహణకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. నగర పరిధిలోని అన్ని పర్యాటక ప్రాంతాల్లో వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని, కనీస వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొట్లకొండపై మరుగుదొడ్లు కట్టించాలని, ఇతర ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

**5 నుంచి 12 గంటల పాటు తిరిగేలా ప్యాకేజీలు**

విశాఖ అందాలను వీక్షించేందుకు వచ్చిన విదేశీ పర్యాటకులకు ఇక్కడ టూరిజం ప్రాంతాలను చూపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారు ఐదు నుంచి 12 గంటల పాటు సమయం వెచ్చించేలా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రూయిజ్ టూరిజానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవాలని సూచించారు. వారు ఇక్కడ ఉండేలా.. అధిక సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కలెక్టర్ వెంట టూరిజం ఆర్డీ ఫణి శ్రీనివాస్, టూరిజం ఉన్నతాధికారి దాస్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL12273

# ప్రజలను రక్షించేందుకు నిరంతర చర్యలు .. జిల్లా కలెక్టర్







పెదపారుపూడి, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో అధిక వర్షాలు, వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలోని ప్రజలను రక్షించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు నిరంతర చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి పెదపారుపూడి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. గ్రామాలలోని వీధుల్లో తిరుగుతూ వరద ముంపు పరిస్థితులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఈ క్రమంలో వారు ట్రాక్టర్, ద్విచక్ర వాహనంపై చేరుకొని పుట్టగుంట, మోపర్రు గ్రామాల వద్ద బుడమేరు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. మోపర్రు గ్రామాన్ని తక్షణమే ఖాళీ చేయించి ప్రజలను దగ్గరలోని పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుడమేరు పొంగి ప్రవహించడం కారణంగా పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, దీంతో కొన్ని గ్రామాలు ముంపుకు గురై ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పునరావాస కేంద్రాలకు చేర్చేందుకు ప్రభుత్వం తరఫున బస్సులు, పడవలు, సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని, ప్రజలు అశ్రద్ధ చేయకుండా సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కోరారు. ఇప్పటికే పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి సమయాలలో భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తాగునీరు ఇతర వసతులు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# తోటల్లో నీటి నిల్వలలను తొలగించాలి

## నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ బొర్రా కనకమహాలక్ష్మి...



ఏలూరు/నూజివీడు, తెలంగాణ ముచ్చట్లు : ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో మామిడితోటల్లో బాగా నీరునిల్వ ఉండే అవకాశం ఉందనీ, రైతులంతా దానిని తొలగించే ఏర్పాట్లు చేసుకోవాలని డాక్టర్ వై ఎస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం అనుబంధం గా ఉన్న నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ బొర్ర కనకమహాలక్ష్మి కోరారు. బుధవారం జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్ తో కలిసి నూజివీడు మండలం మీర్జాపురంలో మిర్చిపంటను పరిశీలించారు. రాష్ట్రంలో మామిడి ముఖ్యంగా ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో సాగవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల అధిక వర్షాలు పెద్దఎత్తున కురిసినందున మామిడితోటల్లో కొమ్మలు విరగటం, ఇంకొన్ని చోట్ల చెట్లు ఒరగటం వంటివి జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్లో మామిడితోటల్లో వీలైనంత త్వరగా అధికంగా ఉన్న నీటిని పంపించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కొత్తగా నాటిన మొక్కలకు, 2-3 అడుగుల ఎత్తు ఉండే కర్రలను ఊతం ఇవ్వాలని పేర్కొన్నారు. ఒరిగిన లేదా పడిపోయిన చిన్న చెట్లను లేపి మట్టిని ఎగదోయాలన్నారు. విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డో పేస్ట్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూతగా పూయాలని సూచించారు. మొక్క చుట్టూ డబుల్‌రింగ్ పద్ధతి ద్వారా పాదులను ఏర్పాటుచేయటం వలన నీరు మొదల్లో నిల్వవుండా నివారించొచ్చునని వివరించారు. చెట్ల మధ్య దున్ని తేమ ఆవిరి అయ్యేలా చూడాలని కోరారు. యూరియా 500 గ్రా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 500 గ్రాములు, పశువుల ఎరువు 25 కిలోలు చొప్పున ఒక్కో చెట్టుకి వేసుకోవాలన్నారు. చెట్లు త్వరగా కోలుకోవడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, బరాక్స్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కార్బండిజమ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా పక్షి కన్ను తెగులును నివారించొచ్చునని వివరించారు. ఆకులను కత్తిరించే ముక్కు పురుగు ఆకుచుట్టు పురుగునివారణకు పురుగు ఆశించిన ఆకులను పోగుచేసి తగులబెట్టాలన్నారు. క్లోరిపైరిఫాస్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకు తొలుచు పురుగు నివారణకు ఆశించిన ఆకులను కత్తిరించి కాల్చివేసి క్వినాల్‌ఫాస్ ఒక ఇసి క్యూ2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకులపైన బబ్బలు, ఆకు జల్లెట్ గూరు పురుగు నివారణకు పురుగు కట్టిన గూళ్లను తొలగించాలి. తద్వారా క్వినాల్‌ఫాస్ 2.మి.లీ. లేదా క్లోరో పైరిపాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాలు తగ్గాక వేడివాతావరణం లో రసం పీల్చే పురుగులు వచ్చినట్లయితె ఇమిడా క్లోప్రిడ్ 0.3 %ఎశ్రీ% ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.

# పౌష్టికాహారం తో పాటు వ్యాయామం ద్వారా పిల్లల్లో మానసిక ఉల్లాసం








పల్నాడు, తెలంగాణ ముచ్చట్లు : పౌష్టికాహారం తో పాటు వ్యాయామం ద్వారా పిల్లల్లో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరగడంతో పాటు రక్తహీనత తగ్గుతుందని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక నరసరావుపేటలోని శంకర బారతి పురం జిల్లా పరిషత్ పాటశాలలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ -1 నుండ 30 వ తేది వరకు పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించడము జరుగుతుందన్నారు. పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం ఈ మాసోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందులోభాగంగా రక్త హీనత పై అవగాహన కల్పించడం, రక్త పరీక్షలు నిర్వహించి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రోత్ మానిటరింగ్, కాంప్లిమెంటరీ ఫీడింగ్, పోషణ్ భి పాడాయి భి,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, మరియు ఓవర్ ఆల్ న్యూట్రిషన్ వంటి వి ముఖ్య ఉద్దేశం అన్నారు. స్కూళ్ళలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సవినియోగం చేసుకోవాలనారు. రక్త హీనత వల్ల నీరశంగా ఉండడం , ఏకాగ్రత లేకపోవడం, నిస్సత్తువ వంటి లక్షణాలు ఉంటాయన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా ప్రతి 2 నెలలకు ఒకసారి రక్త పరీక్షలు నిర్వహించి రక్త హీనత ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కూలు వద్ద, ఇంటి వద్ద, మరయు గ్రామాలలో పర్యావరణాని పరిరక్షించాలన్నారు. ప్రతి విద్యార్ధి చే చెట్లు నాటించి వారికే మొక్కల సంరక్షణ భాద్యత అప్పగించాలన్నారు. పచ్చ దనం పెంపు ద్వారా ఆక్సీజన్ అందుతుందని తద్వారా పరిసుద్దమైన గాలి వీస్తుందన్నారు. ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ అధికారి ఉమా రాణి మాట్లాడుతో పౌష్టికాహార మాసోత్సవాల పై వివరించారు. జిల్లా వైద్యాధికారి డా. బి. రవి మాట్లాడుతూ రక్త హీనత పే అవగాహన కల్పించారు. ఈ%ఇ% కార్యక్రమములో జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొనారు. అనంతరం పిల్లలలో రక్తపరీక్షలను పరిశీలించారు అదేవిధంగా పౌష్టికాహారం పై ఏర్పాటుచేసిన ప్రత్యేక స్టాల్ ను తిలకించారు..

# శ్రీశైలం దేవస్థానం లో ఘనంగా ముగిసిన శివచతుస్సప్తాహ భజనలు





శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు : లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన శివచతు స్సప్తాహ భజనలు భాద్రపద శుక్ల పాద్యమి అయిన ఈరోజు (04.09.2024)తో ముగిసాయి. శ్రావణశుద్ధ పాద్యమి రోజున (05.08.20243) ఈ అఖండ భజనలు ప్రారంభించబడ్డాయి. ఈ భజన కార్యక్రమంలో శ్రావణమాసమంతా కూడా నిరంతరంగా రేయింబవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. ఆలయప్రాంగణ ములోని వీరశిరోమండపంలో ఈ విశేష కార్యక్రమం నిర్వహించ బడినది. కాగా కర్నూలు నగరానికి చెందిన అయిదు భజన బృందాలకు మరియు కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేయడానికి అవకాశం కల్పించబడింది. సుంకులమ్మ భజన మండలి వారు(05.08.2024నుండి 09.08.2024),శ్రీ రామాంజనేయ భజనమండలివారు (09.08.2024 నుండి 13.08.2024 వరకు), శ్రీ లక్ష్మీ చెన్నకేశవ నాటక కళా భజన మండలి వారు (13.08.2024 నుండి 17.08.2024 వరకు), శ్రీ చెన్నకేశవ నాటక కళా భజన మండలి వారు ( 17.08.2024 నుండి 21.08.2024 వరకు) శ్రీ గురునిమిషాంబదేవి భజన మండలి వారు (21.08.2024 నుండి 25.08.2024వరకు), శ్రీశైల మల్లికార్జున భజనసంఘ్, బళ్ళారి, కర్ణాటక వారు (25.08.2024 నుండి 28.08.2024 వరకు) మల్లికార్జున భజన సంఘం, సుంకేశ్వరాహాల్, రాయచూరు జిల్లా మరియు ప్రభులింగ సేవా సంఘం గోపన దేవర హళ్లి, రాయచూరు జిల్లా, కర్ణాటక (28.08.2024 2 04.09.2024)పాల్గొన్నారు. కాగా పవిత్ర శ్రావణమాసములో శివనామస్మరణ అత్యంత విశిష్టమైనదిగా చెప్పబడుతోంది. లోక కల్యాణం కోసం ప్రతీ సంవతర్సరం శ్రావణమాసములో దేవస్థానం అఖండ శివచతుస్సప్తాహ భజనలు నిర్వహిస్తోంది.

# వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

బాపట్ల, తెలంగాణ ముచ్చట్లు : వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద ఉధృతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్దకు చేరుకున్నారు. కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు కలిసి పరిశీలించారు. వారధి వద్ద మూడు రోజుల క్రితం నది కట్టకు పడిన గండిని పరిశీలించారు. పెసర్లంక గ్రామం ప్రధాన రహదారి దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లంక గ్రామంలోని ఇళ్లలోకి వెళ్లి వరద తాకిడికి దెబ్బతిన్న వస్తువులను పరిశీలించారు. కొన్ని గృహాలు ధ్వంసం కాగా, మరికొన్ని గృహాలు దెబ్బతినడంతో గ్రామ ప్రజలతో మాట్లాడారు. భోజనం, ఆహార పదార్థాల పంపిణీ సక్రమంగా అందుతుందా లేదా అంటూ కలెక్టర్ ఆరా తీశారు. వైద్య శిబిరాలలో సిద్ధంగా ఉంచిన ఔషధాలను పరిశీలించారు. లంక గ్రామాలలోని ప్రజలకు తక్షణమే సహాయక చర్యలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆహారపదార్థాలు ప్రతి ఒకరికి అందేలా చూడాల న్నారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రజలకు వ్యాధులు సోకకుండా వైద్య శిబిరాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. లంక గ్రామాలలో వైద్య సిబ్బంది సర్వే నిర్వహించి వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరి బాబు చెప్పారు. పెసర్లంక గ్రామంలో వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే చేయాలన్నారు. అనారోగ్యంతో ఎవరు బాధపడరాదన్నారు. చెత్త తొలగింపు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

# సినిమా న్యూస్




# దేవర, తంగం రొమాన్స్ వైరల్



ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా రూపొందిన దేవర సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే రెండు పాటలు విడుదల చేసిన మేకర్స్ మూడో పాటకు రెడీ అయ్యారు. రెండో పాట చుట్టమల్లె కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ పాటలోని జాన్వీ కపూర్ అందానికి అంతా ఫిదా అయ్యారు. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ కాంబోకి మంచి రెస్పాన్స్ దక్కింది. దేవర మూడో పాట కూడా ఎన్టీఆర్, జాన్వీ రొమాంటిక్ బిట్ గా రాబోతుంది. దావుది.. అంటూ సాగే మూడో పాటకు సంబంధించిన స్టిల్స్ ఇంకా ప్రోమో వీడియోను విడుదల చేశారు. సెకండ్ పాటకు ఏమాత్రం తగ్గకుండా మూడో పాట ఉంటుందని ఇప్పటికే విడుదల అయిన పోస్టర్స్ ను ప్రోమో ను చూస్తే అర్థం అవుతుంది. నేడు సాయంత్రం విడుదల అవ్వబోతుంది. పాట విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు విడుదల చేసిన ఈ స్టిల్ కి మంచి స్పందన దక్కింది. ఎన్టీఆర్ ను దేవరగా, జాన్వీ కపూర్ ను తంగం పాత్రలో చూడబోతున్న విషయం తెల్సిందే. దేవర, తంగం ల ఈ రొమాంటిక్ ఫోజ్ సినిమా పై ఆసక్తి పెంచే విధంగా ఉంది. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ కాంబో మూవీ కోసం గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఫ్యాన్స్ ఇంకా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వీరి కాంబో మూవీ దేవర రూపంలో రాబోతుంది. దేవర రెండు పార్ట్ లుగా విడుదల అవ్వబోతుంది. మొదటి పార్ట్ లో ఎన్టీఆర్, జాన్వీ కపూర్ ల మధ్య ఉండే రొమాంటిక్ సన్నివేశాలు, లవ్ సాంగ్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా ఉంటాయనే టాక్ మొదటి నుంచి వినిపిస్తోంది. ఆ ప్రచారం నిజమే అన్నట్లుగా ఇటీవల విడుదల అయిన చుట్టమల్లే పాట నిలిచింది. ఇప్పుడు మూడో పాట కూడా ఆకట్టుకోబోతుంది. బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయినా కూడా జాన్వీ కపూర్ కి సాలిడ్ సక్సెస్ ఇప్పటి వరకు పడలేదు. దాంతో ఈ సినిమా పై ఆమె చాలా ఆశలు పెట్టుకుని వెయిట్ చేస్తోంది. నటిగా ముందు ముందు టాలీవుడ్ లో మరిన్ని సినిమాలు చేయాలంటే ఈ సినిమాలో ఎన్టీఆర్ తో చేసిన రొమాన్స్ హిట్ అవ్వాలి. ఇలాంటి ఫోజ్ లు చూస్తూ ఉంటే ఎన్టీఆర్ కి జాన్వీ కపూర్ భలే జోడీ అయ్యిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఎన్టీఆర్ దేవర సినిమా తర్వాత చరణ్ తో బుచ్చిబాబు దర్శకత్వంలో జాన్వీ కపూర్ సినిమా చేయబోతున్న విషయం తెల్సిందే.

# అషు.. ఇంతకంటే ఘాటైన లుక్ మరొకటి ఉంటుందా?



ఆషురెడ్డి ప్రస్తుతం సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో అందరినీ ఆకర్షిస్తోంది. మొదట జూనియర్ సమంతగా పాపులర్ అయిన ఆషురెడ్డి, ఇప్పుడు తన ప్రత్యేకమైన స్టైల్‌తో, ఆహార్యంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌కి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తోంది. ఆషు తన మొదటి రోజుల్లో షార్ట్ వీడియోలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది, ఆ తర్వాత టెలివిజన్ షోలలో పాల్గొని పేరు పొందింది. రెండు సార్లు బిగ్ బాస్ షోలో పాల్గొనడంతో ఆమె క్రేజ్ మరింత పెరిగింది. ఆ షో తర్వాత ఆషు ఓటీటీ, టీవీ షోలలో హోస్ట్‌గా రాణించింది. తన నమ్మకాన్ని మరింతగా పెంచుకున్న ఆమె, సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌తో రోజూ కనెక్ట్ అవుతూ హాట్ ఫోటోషూట్స్‌తో అభిమానులను మెప్పిస్తోంది. ఆర్జీవీతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూ ఆమెకు ఊహించని గుర్తింపు తెచ్చింది. అలాగే ఆమె ఇమేజ్‌ను పూర్తిగా మార్చింది. కెరీర్ ప్రారంభంలో బొద్దుగా కనిపించిన ఆషు, ఇప్పుడు స్లిమ్ లుక్‌లోకి మారి, బాలీవుడ్ నాయికలతో పోటీ చేసే రేంజ్‌లో గ్లామర్ ప్రదర్శన చేస్తోంది. ఆషు తాజాగా రెడ్ కలర్ బ్లేజర్ లో పోజులు ఇచ్చిన విధానం స్టన్ అయ్యేలా చేస్తోంది, ఆ ఫోటోలని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఆమె గ్లామర్ ఫోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె ఏంజిల్ లా ఉందని కామెంట్ చేస్తున్నారు. ఆషురెడ్డి ఇప్పుడు టాలెంట్‌తో పాటు గ్లామర్ షోలోనూ తన ప్రత్యేకతను చూపిస్తూ అలరిస్తోంది. ప్రస్తుతం ఆమె సూపర్ హీరో కాన్సెప్ట్ మీద తెరకెక్కుతున్న "ఏ మాస్టర్ పీస్" అనే సినిమాలో నటిస్తోంది. మరికొన్ని సినిమాలు డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

# చిన్న నటి.. ఇది కదా గ్రేట్ నెస్ అంటే..!



అవును.. ఇది కదా గ్రేట్ నెస్ అంటే..! చిన్న హీరోయిన్ పెద్ద మనసు అందరినీ కదిలించింది.. సదరు నటి ఆదర్శం మరిపిస్తోంది..! తన నుంచి వచ్చిన ఈ ప్రకటన నిజంగా ఆలోచింపజేసేది. పెద్ద స్టార్లు కోట్లకు కోట్లు పారితోషికాలు అందుకుంటున్న అగ్ర కథానాయికలు ఇంతవరకూ ఒక్కరు కూడా ఏపీ-తెలంగాణలో వరద ముప్పు ఎదుర్కొన్న సాధారణ ప్రజలకు సాయం ప్రకటించలేదు. ఎవరో వేళ్ల మీద లెక్కించదగినంత మంది సెలబ్రిటీలు మాత్రమే సాయం ప్రకటించారు. పలువురు అగ్ర నాయికలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొన్నా కానీ, ఇప్పటి సందర్భానికి తగ్గట్టు స్పందించి ఉంటే బావుండేదని ఫ్యాన్స్ కోరుతున్నారు. చిన్న సినిమాలతో పాటు పవన్ కల్యాణ్ %-%వకీల్ సాబ్%-%లో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన తెలుగమ్మాయి అనన్య నాగళ్ల స్పందన ఇప్పుడు అందరికీ స్ఫూర్తి నింపుతోంది. అనన్య ఇప్పుడు తెలుగు ప్రజల కష్టాలను చూస్తూ వదిలేయలేదు. నేనున్నాను! అంటూ ముందుకు వచ్చి ఏకంగా ఇరు తెలుగు రాష్ట్రాలకు కలిపి 5లక్షల ఆర్థిక సాయం ప్రకటించింది. అనన్య ప్రకటన ఇలా ఉంది. %--%రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరలోనే ఈ విపత్తు నుండి మన రాష్ట్రాలు కోలుకోవాలని కోరుకుంటూ, వరద నుండి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకి సహాయపడాలని నా వంతుగా ఆంధ్ర ప్రదేశ్ - తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరొక 2.5 లక్షలు విరాళం గా ప్రకటిస్తున్నాను%--% అని అన్నారు. చిన్న నటి తానవంతు సాయంతో పెద్ద మనసు చాటుకుంది. మిగత పెద్ద నటీమణులు, నాన్ లోకల్ హీరోయిన్స్ కూడా హెల్ప్ చేస్తే బాగుంటుందని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.

# మరోసారి బికినీలో లక్ష్మీ రాయ్ గ్లామర్ డోస్



లక్ష్మీ రాయ్ సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా చాలా సినిమాల్లో నటించింది. 2004లో శ్రీకాంత్ సరసన "కాంచనమాల కేబుల్ టీవీ" సినిమాతో ఆమె వెండితెరకు ఎంట్రీ ఇచ్చింది. కానీ, ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధించకపోవడంతో ఆమెకు తెలుగులో పెద్ద అవకాశాలు దక్కలేదు. అయితే, రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన "కాంచన" సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు లభించాయి. సినిమా ఘన విజయాన్ని సాధించడంతో లక్ష్మీ రాయ్ దక్షిణాది సినిమాల్లో బిజీ అయ్యింది. ఆమెకు పెద్ద అవకాశాలు రాకపోయినా, ముఖ్యంగా ఐటెం సాంగ్స్ లో నటిస్తూ అభిమానులను అలరించింది. రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ వంటి టాప్ హీరోలతో చేసిన పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఖైదీ నెంబర్ 150 "రత్తాలు" పాటతో మరో లెవెల్ క్రేజ్ అందుకుంది. అప్పటి నుంచి టాలీవుడ్ ఫ్యాన్స్ అదే పేరుతో పిలుస్తున్నారు. తన అందంతో, అభినయంతో లక్ష్మీ రాయ్ కుర్రాళ్ళ మనసు దోచుకుంటూ, సోషల్ మీడియాలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ఆమె బికినీ ఫోటో షూట్స్, స్టైలిష్ లుక్స్ తో అభిమానులకు దగ్గరయ్యింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**

**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com